# పాండవుల కథ

వీరు మహాభారతంలోని పాండవుల కథలను పద్యరూపంలో ఆలపిస్తూ ఉంటారు. వీరు "తోటి" కులానికి చెందినవారు. రోజుకొక అంశం చొప్పున మహాభారత కథను 30 రాత్రులు కథగా చెబుతారు. వీరు గొండ్స్‌జాతి యొక్క ఆచార వ్యవహారాలను పాటిస్తారు. వీరు నాగోంబా, జల్లిదేవర, భీమదేవర మరియు రేణుకాదేవులను పూజిస్తారు. పోచమ్మ, ఎల్లమ్మ జాతరలకు, దసరా, దీపావళి, సంక్రాంతి పండుగలను చేసుకుంటారు.

పంటకోతలసమయంలో నెలపొడుగునా ఉదయం 4.00 గంటలకు ఊళ్లో మేలుకొలుపు పాటలు ముఖ్యంగా "తత్వాలు" పాడుతారు. సంక్రాంతి రోజున అందరి ఇళ్లకు వెళ్లి ధాన్యం సేకరించుకుంటారు. ఈ బృందంలో నలుగురు కళాకారులు ఉంటారు. కథకుడు కిన్నెర వాయిస్తూ కథ చెబుతాడు. ఇంకొకతను మద్దెల వాయిస్తూ, ఇంకొకతను తాళం, ఇంకొకతను కథకుడుకు వంతగాడుగా ఉంటాడు.

వీరు మహాభారతంలోని ఘట్టాలనే కాక, వీరంతట వీరు తయారుచేసుకొనిన కొన్ని కథలను కూడా చెబుతారు. వీరు మహాభారతంలోని పాండవజననం, శశిరేఖాపరిణయం, ద్రౌపదీ వస్త్రాపహరణం, కీచకవధ, బకాసురునివధ కథలను చెప్పెదరు. మహాభారతంలో లేని కుంతీ లగ్నం, సహదేవుని లగ్నం మొదలైనవి వారు కథలను సృష్టించుకొని చెబుతారు. ఈ కథలన్నిటిలోను ఆంధ్రప్రాంతంలో ఉన్న వివాహ కార్యక్రమాలకు సంబంధించిన వివరాలు తెలియపరుస్తారు. వీరు తమ కథలో భీముని పాత్రకు ప్రత్యేకత కల్పించి ఆయనను గొప్పనాయకునిగా కథ చెప్పెదరు. ఆయనయొక్క బలం గురించి చేసిన వీరోచిత కార్యాల గురించి చాలా గొప్పగా చెబుతారు. వీరి కథలు చక్కని సరళమైన తెలుగు భాషలో తెలుగు జీవనశైలి ప్రతిబింబిస్తూ తెలుగు సామెతలతో కొనసాగి శ్రోతలను అలరిస్తారు.

పాండవులు ఎక్కువగా ఆదిలాబాద్‌జిల్లాలో ఉన్నారు. రంగారెడ్డి, వరంగల్, నిజామాబాద్, నల్గొండ కొద్ది మంది హైదరాబాదు నగరంలో ఉన్నారు.